క్లుప్తంగా

పోలీసుల కవాతు



వల్లూరు మండలంలో కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

వల్లూరు : సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీసులు అన్నారు. మండలంలోని క్రిటికల్ గ్రామాలైన అంబవరం, తోల్లగంగనపల్లె, నల్లపురెడ్డిపల్లె, థెరిసా నగర్, రామిరెడ్డి కొట్టాలు గ్రామాల్లో శుక్రవారం కేంద్ర సాయుధ బలగాలతో కలిసి స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని కల్పించి ప్రజల్లో భయాందోళనలు పోగొట్టడమే లక్ష్యంగా పోలీసు శాఖ పని చేస్తోందని అన్నారు.

బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థి



విద్యార్థి కనిష్కను అభినందిస్తున్న కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి

కడప ఎడ్యుకేషన్: కడప అక్కాయపల్లెలోని పవన్ కాన్సెప్ట్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న సుంకేసుల కనిష్క గత రెండున్నర సంవత్సరం నుంచి జెన్ సిటోర్యు కరాటే స్కూల్లో శిక్షణ పొందుతూ బ్లాక్ బెల్ట్ సాధించిందని పవన్ కాన్సెప్ట్ స్కూల్ అధినేత లెక్కల జోగిరామిరెడ్డి తెలిపారు. ఇందుకుగాను ఆయన శుక్రవారం సుంకేసుల కనిష్కను, కరాటే మాస్టార్ విజయ్‌ను పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా కనిష్కకు బ్లాక్ బెల్ట్, ప్రశంసపత్రాన్ని అందచేశారు.

వలంటీర్లు రాజీనామా

కమలాపురం: మండల పరిధిలోని ఎర్రగుడిపాడు, పొడదుర్తి గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న 13 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. శుక్రవారం వారు స్థానిక ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఎంపీడీఓ జ్యోతికి తమ రాజీనామా పత్రాలను అందజేశారు.

చెన్నూరు.. అభివృద్ధి జోరు

చెన్నూరు మండలం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. గ్రామీణ రహదారుల ఏర్పాటుతో పాటు ఉప్పరపల్లె -పుష్పగిరికి డబుల్ రోడ్డు సౌకర్యంతో కొత్త అందాలను సంతరించుకుంది. ఓబులంపల్లె సమీపంలో బ్రిడ్జి.. 500 మెట్రిక్ టన్నుల గోడౌన్.. సీసీ రోడ్లు.. 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రానికి నూతన భవనాలు.. డ్రైనేజీ కాలువలు.. నీటి సమస్య పరిష్కారానికి కొత్త బోర్లు.. నాడు – నేడుతో పాఠశాలలకు నూతన భవనాలు.. ఇలా అన్నింటా చెన్నూరు.. అగ్రగామిగా నిలుస్తోంది. ప్రభుత్వం కల్పించిన అన్ని వసతులు, సౌకర్యాలకు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ఓబులంపల్లె పిల్లవంకపై రూ. 46 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి

చెన్నూరు : చెన్నూరు మండలంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి పురోగతి సాధించింది. ప్రజల వద్దకే పాలన అందించడానికి ప్రభుత్వం సచివాలయం, రైతు భరోసా కేంద్రం, పాల కేంద్రాలు, వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీలు, ఇలా ప్రతి ఒక్క కార్యాలయం ఏర్పాటు చేసింది.

- మండలంలో 10 గ్రామపంచాయతీలలో 9 గ్రామ సచివాలయాలు, ఒక్కొక్క సచివాలయం 40 లక్షల రూపాయలతో నిర్మించారు. 9 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆరు వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేశారు. డిజిటల్ లైబ్రరీ 16 లక్షల రూపాయలతో చేపట్టారు. వైయస్సార్ పాల కేంద్రాల నిర్మాణం చేశారు.
- నాడు నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలకు నూతన శోభ ఏర్పడింది. మండలంలో 43 పాఠశాలలకు 34 పాఠశాలలు నాడు నేడు కింద కొత్త శోభను సంతరించుకున్నాయి. ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు పెరగడంతోపాటు నాణ్యమైన మెను తో కూడిన భోజనం అందించారు.

గ్రామీణ ప్రాంతాలకు డబుల్ రోడ్లు



ఉప్పరపల్లె మెయిన్‌రోడ్డు నుంచి రూ. 9.50 కోట్లతో పుష్పగిరికి వెళ్లే డబుల్ రోడ్డు

ఉప్పరపల్లె మెయిన్ రోడ్డు నుండి, పుష్పగిరి వరకు 9 కోట్ల 50 లక్షల రూపాయలతో డబుల్ రోడ్డు ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఉప్పరపల్లె, గోపవరం, శివాలపల్లె హరిజనవాడ, శివాలపల్లి మెయిన్ అదేవిధంగా పుష్పగిరి ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా పోయింది. గతంలో ఈ రహదారి నుండి వెళ్లాలంటే అటు వాహనదారులు కానీ, ఇటు బాటసారులు గాని ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. అంతేకాకుండా చుట్టుపక్కల పొలాలు ఉండడంతో రైతులు పొలాల నుండి ధాన్యం, వరిగడ్డి వాహనాల ద్వారా తోలుకోవాలంటే ఎంతో ఇబ్బందిగా ఉండేదని.. ఇప్పుడు అలాంటి సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపిందని ఆయా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- శివాలపల్లె హరిజనవాడ నుండి శివాలపల్లె మెయిన్ కు వెళ్లే మార్గంలో 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు ఏర్పాటు చేశారు. చెన్నూరు మెయిన్ రోడ్డు నుండి వనం వీధివరకు 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు ఏర్పాటు చేశారు.
- రూ. 30 లక్షలతో డ్రైనేజీ పనులు పూర్తి చేయడంతో పాటు, చెన్నూరు రాజుల కాలనీ నుండి, బెస్త కాలనీ వరకు 40 లక్షల రూపాయలతో మెయిన్ డ్రైనేజీ పనులు చేపట్టారు. దీంతో లోతట్టు ప్రాంతాలైన రాజుల కాలనీ, బెస్త కాలనీ, కొత్తగాంధీనగర్, యానాది కాలనీ, సరస్వతి నగర్, లక్ష్మీ నగర్ కాలనీ వాసుల డ్రైనేజీ ఇబ్బందులు తీరాయి. అదేవిధంగా గడపకు గడపకు కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్క సచివాలయాల పరిధిలో 20 లక్షల రూపాయలతో పనులు చేపట్టడం జరిగింది. ఇవే కాకుండా కోట్లాది రూపాయలు వెచ్చించి మండల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేసింది.

తాగునీటికి ఇబ్బంది లేకుండా..

మండలంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చేశారు. ముఖ్యంగా చెన్నూరు, అరుంధతి నగర్, కొత్త గాంధీనగర్, లక్ష్మీ నగర్, సరస్వతి నగర్, బెస్త కాలనీ, రామనపల్లిలో కూడా ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా కొత్తగా బోర్లు వేయడమే కాకుండా పైపు లైన్లు ఏర్పాటు చేశారు.



చెన్నూరులో తాగునీటికి ఇబ్బంది లేకుండా పైపులు వేస్తున్న దృశ్యం

ఉప్పరపల్లెలో గోడౌన్ నిర్మాణం



ఉప్పరపల్లెలో రూ. 68 లక్షలతో నిర్మించిన గోడౌన్

ఉప్పరపల్లె గ్రామపంచాయతీలో రైతులకు సంబంధించిన ధాన్యాన్ని నిలువ ఉంచుకునేందుకు 500 మెట్రిక్ టన్నుల గోడౌన్ ను రూ. 68 లక్షలతో నిర్మించారు. అదే విధంగా గోడౌన్ కాంపౌండ్ వాల్ రూ.18 లక్షలతో చేపట్టారు. దీంతో ఉప్పరపల్లె, నర్సారెడ్డి పల్లె, దుగ్గనపల్లె గ్రామాల లోని రైతులు తాము పండించిన పంటల ధాన్యాన్ని నిలువ ఉంచుకోవడానికి ఎంతో ఉపయోగంగా మారింది.

మెరుగైన వైద్య సౌకర్యాలు

చెన్నూరు 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని నాడు నేడు కింద రూ.4.50 కోట్లతో నూతన భవనాలు చేపట్టారు. ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యం అందించడమే లక్ష్యంగా, సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని జబ్బులకు వైద్యులను ఏర్పాటు చేయడమే కాకుండా అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. మందుల కొరత లేకుండా చూడడంతోపాటు వైద్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేశారు.



చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రం

ఓబులంపల్లెలో బ్రిడ్జి నిర్మాణం

మండలంలోని ఓబులంపల్లె గ్రామ సమీపంలోని పిల్ల వంక మీదుగా రూ.46 లక్షలతో బ్రిడ్జి ఏర్పాటు చేశారు. గతంలో అక్కడ ఉన్న చిన్న వంతెన దెబ్బతినడంతో, ఓబులంపల్లె, నజీర్ బేగ్ పల్లి, గుర్రంపాడుతోపాటు ముండ్ల పల్లి గ్రామ ప్రజలకు ఎంతో ఇబ్బందిగా ఉండేది. ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి పనులు వేగవంతంగా చేపట్టి పూర్తి చేసింది.



చెన్నూరులోని గ్రామ సచివాలయం



ఉప్పరపల్లెలో చేపట్టిన డ్రైనేజీ పనులు



వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ

సీఎం జగన్‌కు మోసం చేయడం రాదు

పెండ్లిమర్రి: సీఎం వైఎస్ జగన్‌కు అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వడమే తెలుసు... చంద్రబాబులా అబద్ధపు హామీలు ఇచ్చి మోసం చేయడం రాదని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం మండలంలోని కోనాయపల్లె, పాతసంగటిపల్లె, చెన్నంరాజుపల్లె, మమ్ముసిద్దుపల్లె, రంపతాడు, శ్రీనివాపురం, ఎనుగువారిపల్లె, యార్లపాడు, గంగులయ్యగారిపల్లె, రాళ్లపల్లె గ్రామాల పరిధిలోని ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారితో ముఖాముఖీ మాట్లాడారు. సంక్షేమ పథకాలు మళ్లీ అమలు కావాలంటే ఎన్నికలల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, పొలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, సర్పంచ్ సుజాత, మాజీ జెడ్పీటీసీ భాస్కర్, వైఎస్సార్‌సీపీ నాయకులు రామమోహన్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, శివారెడ్డి, మల్లారెడ్డి, హుస్సేన్, బ్రహ్మంరెడ్డి పాల్గొన్నారు.



కోనాయపల్లె చెరువులో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సతీమణి పోచంరెడ్డి అరుణమ్మ అన్నారు. శుక్రవారం ఆమె తన కోడలు నవ్య తేజతో కలిసి చెన్నూరు కొత్త గాంధీ నగర్, అరుంధతి నగర్, బెస్త కాలనీలలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

– ఉప్పర పల్లెలో త్రిలోకనాథ్ రెడ్డి, గాజులపల్లి జయరామిరెడ్డి, ఎర్ర సాని మోహన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ నరసయ్య, నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జీఎస్ భాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ దిలీప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జీఎస్ భాస్కర్ రెడ్డి, ఆర్‌వీఎస్ ఆర్, రామ సుబ్బారెడ్డి, ఆర్ఎస్ఆర్, ముదిరెడ్డి సుబ్బా రెడ్డి, ద్వారకనాథరెడ్డి, శివారెడ్డి, గుమ్మల మధుసూదన్ రెడ్డి, శ్రీలక్ష్మి, పుత్త వేణుగోపాల్ రెడ్డి, రఘురాం రెడ్డి, మోహన్ రెడ్డి, , సిద్ధవటం హరి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, జేసీఎస్ కనీ్వనర్లు నిరంజన్ రెడ్డి, ఆరవేటి శ్రీనివాసులు, మెడికల్ రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చెన్నూరు అరుంధతినగర్‌లో ప్రచారం చేస్తున్న పోచంరెడ్డి అరుణమ్మ, ఇతర నేతలు

హోరెత్తుతున్న ఎన్నికల ప్రచారం



కడప కార్పొరేషన్: 12వ డివిజన్ ఫక్కీరుపల్లెలో ప్రచారం చేస్తున్న మేయర్ సురేష్ బాబు



వీరపునాయునిపల్లె : అడవిచెర్లోపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కడప కార్పొరేషన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. శుక్రవారం సాయంత్రం 12వ డివిజన్‌లోని ఫక్కీరుపల్లె ప్రాంతంలో మేయర్ సురేష్ బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు రెండు ఓట్లు వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ సానపురెడ్డి శివకోటిరెడ్డి, రఘునాథరెడ్డి, విజయ కుమారి, సునీ త, పాల్గొన్నారు.

– ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు బంగారు నాగయ్య యాదవ్, పార్టీ నగర అధ్యక్షుడు ఎస్. సుబ్బారెడ్డి కోరారు. శుక్రవారం ఉదయం కడప వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ క్రిష్టియన్ మైనార్టీ అధ్యక్షుడు విజయ్ కిషోర్, బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రావు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు రామక్రిష్ణ, సంపత్, అతావుల్లా, చైతల్య పాల్గొన్నారు.

– బలిజ సామాజికవర్గంలో మెజార్టీ ప్రజల మద్దతు వైఎస్సార్‌సీపీకేనని మాజీ మున్సిపల్ చైర్మెన్ హరీంద్రనాథ్ అన్నారు. స్థానిక 32వ డివిజన్‌లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు వీపీ నారాయణస్వామి, ఏ. వెంకటేశ్వర్లు, దాసరి శివప్రసాద్, తోటక్రిష్ణ, సుదర్శన్‌రాయల్, శివకేశవ, శ్రీరాములు, రామక్రిష్ణ, కే. ఉమేష్, మస్తానయ్య, స్వర్ణకుమారి, మల్లీశ్వరి పాల్గొన్నారు.

– కడప నగరంలోని 20వ డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం అంజద్ బాషా అల్లుడు ఉమైర్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డిలు ఏపీహెచ్‌బీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు బంగారు నాగయ్య పాల్గొన్నారు.

– నగరంలోని 26వ డివిజన్‌లోని మాసాపేట, స్కావెంజర్స్ కాలనీల్లో డివిజన్ ఇన్‌చార్జి త్యాగరాజు ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మె న్ హరీంద్రనాథ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బలిజ నాయకులు తోటక్రిష్ణ, దాస రి శివప్రసాద్, శ్రీరాములు, రామక్రిష్ణ, శివకేశవ, పత్తిరాజేశ్వరి, ఉమామహేశ్వరి, మల్లీ శ్వరి పాల్గొన్నారు.

– 30వ డివిజన్‌లోని నాగరాజుపేట, ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతాల్లో కార్పొరేటర్ షఫీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. నాయకులు సుభాన్‌బాషా, అన్సర్ బాషా, మోహిద్దీన్‌సాబ్ పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

వీరపునాయునిపల్లె : ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అయ్యవారిపల్లె, గడ్డంవారిపల్లె, అడవిచెర్లోపల్లె గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించడంతో పాటు మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకొనేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, పుణ్యభూమి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు సాయినాథశర్మ, డీసీసీ బ్యాంకు మాజీ చైర్మెన్ అనిల్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే సోదరుడి కుమారుడు క్రిష్ణ సాయిరెడ్డి, స్థానిక నాయకులు సాంబశివారెడ్డి, నారాయణరెడ్డి, క్రిష్ణారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, రవీంద్రారెడ్డి సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



కడప కార్పొరేషన్: 20వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న డిప్యూటీ సీఎం అల్లుడు ఉమైర్



కడప కార్పొరేషన్: మార్కెట్ యార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బంగారు నాగయ్య యాదవ్



కడప కార్పొరేషన్: 32వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మెన్ హరీంద్రనాథ్



చెన్నూరు: ఉప్పరపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు

అభివృద్ధి, సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి



పెండ్లిమర్రి: కోరవాండ్లపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి



చింతకొమ్మదిన్నె: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి



కమలాపురం : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గండ్లూరి దినేష్ రెడ్డి



కమలాపురం : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న శ్వేతారెడ్డి, ఇస్మాయిల్ సాహెబ్

పెండ్లిమర్రి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి, అల్లుడు డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం కోరవాండ్లపల్లె, కోరవాండ్లపల్లె బీసీ కాలని, చింతవాండ్లపల్లె, మద్రిమాకులపల్లె, హరిజనవాడ, రేపల్లె, కొత్తసంగటిపల్లె, పగడాలపల్లె గ్రామాల్లో వారు ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, సర్పంచ్ అంజలి, వైఎస్సార్‌సీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, పుల్లారెడ్డి, నాగమల్లారెడ్డి, కేశవరెడ్డి, రామసుబ్బారెడ్డి, సాంబశివుడు, సమరశివుడు, మల్లికార్జునరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె : కడప నగర పరిధిలోని 16వ డివిజన్‌లో గల మేరీ నగర్‌లో శుక్రవారం సీకే దిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి. రవీంద్రనాథరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి, 16 వ డివిజన్ ఇంచార్జ్ నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి, బూత్ కన్వీనర్ హరి చందన్ తదితరులు పాల్గొన్నారు.

కమలాపురం: కమలాపురం నగర పంచాయితీ పరిధిలో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయం కోరుతూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సోదరి శ్వేతా రెడ్డి, తేజా రెడ్డి, పద్మారెడ్డి, దినేష్ రెడ్డి తదితరులు శుక్రవారం పట్టణంలోని దర్గా వీధి, మార్కెట్, పడమట వీధి, తెలుగు వీధి, పకీర్ వీధి, గిడ్డంగి వీధి, ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో కమలాపురం ఎమ్మెల్యేగా రవీంద్రనాథ్‌రెడ్డిని, కడప ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

– కమలాపురం మైనార్టీ నాయకుడు ఇస్మాయిల్ సాహెబ్ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల, జిల్లా నాయకులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా నిలిచింది వైఎస్సార్, జగనే

- టీడీపీ మేనిఫెస్టో ఒట్టి బూటకం
- ఆర్యవైశ్య నాయకులు, కార్పొరేటర్ కె. సూర్యనారాయణరావు



మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు సూర్యనారాయణరావు, కె. రామక్రిష్ణ తదితరులు

కడప కార్పొరేషన్: మొదటి నుంచి ఆర్యవైశ్యులకు అండగా నిలిచింది వైఎస్సార్, ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని ఆర్యవైశ్య నాయకులు, 25వ డివిజన్ కార్పొరేటర్ కె.సూర్యనారాయణరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి కొత్త రామక్రిష్ణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ సి.పుల్లయ్యలతో కలిసి విలేకరులతో ఆయన మాట్లాడారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి మేనిఫెస్టోలో కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ ఉత్సవాలు అధికారికంగా నిర్వహిస్తామని చెప్పడంతో కొందరు నాయకులు వెళ్లి చంద్రబాబును సన్మానించి, ఆర్యవైశ్యులంతా టీడీపీకి మద్దతు ఇస్తామని చెప్పడం దారుణమన్నారు. ఒకరిద్దరు టీడీపీకి మద్దతు ఇచ్చినంత మాత్రానా సామాజికవర్గమంతా మద్దతు ఇచ్చినట్లు కాదన్నారు. టీడీపీ హయాంలో నంద్యాల ఉప ఎన్నికల్లో ఆర్యవైశ్యుల ఓట్లు పొందడానికి చంద్రబాబు రూ.30కోట్లతో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని, ఎన్నికలు పూర్తి కాగానే రూ.30 కూడా ఇవ్వలేదన్నారు. వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు పేరు ప్రకటించారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక 90వేల మంది ఆర్యవైశ్యులకు పింఛన్లు ఇచ్చారని, ఈబీసీ నేస్తం, అమ్మ ఒడి, ఇంటి స్థలాలు, విదేశీ విద్య పథకాల వల్ల లక్షలాదిమంది నిరుపేద ఆర్యవైశ్యులకు లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్ఆర్‌సీపీ ఆర్యవైశ్యులకు 4 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారని, అందులో వెల్లంపల్లి శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇచ్చారన్నారు. టీటీడీ బోర్డులో ప్రతిసారి ఆర్యవైశ్యులకు స్థానం కల్పిస్తున్నారన్నారు. కడపలో ఆర్యవైశ్యులు కోరిన వెంటనే అమ్మవారి శాల చుట్టూ ఉన్న రోడ్లను ఎంపీ అవినాష్‌రెడ్డి, డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబులు నూతనంగా నిర్మించారన్నారు. ఆర్యవైశ్యులకు తోడ్పాటునందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఆర్యవైశ్యులు అండగా ఉంటారన్నారు. తద్వారా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు వంకధారి రాము, తేజ, కె. సంపత్‌కుమార్, కె. సతీష్, ఎల్. శెట్టి గోపాల్, బి. క్రిష్ణారావు పాల్గొన్నారు.